క్లుప్తంగా

విద్యాసంస్థల బంద్



నిజామాబాద్ అర్బన్: నగరంలోని పలు విద్యాసంస్థలను శుక్రవారం ఏబీవీపీ బంద్ చేయించింది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిచెందడంతో ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. అయినా నగరంలోని శ్రీచైతన్యపాఠశాల, విశ్వోదయ పాఠశాల, ఆల్‌ఫోర్స్, వెక్టర్ జూనియర్ కళాశాలలు తరగతులు కొనసాగించాయి. సమాచారం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు అక్కడికి వెళ్లి బంద్ చేయించారు. కార్యక్రమంలో ఇందూర్ జిల్లా కన్వీనర్ దర్శనం ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపి, కంఠేశ్వర్ జోనల్ ఇన్‌చార్జి దుర్గాదాస్ శెల్కే, దుబ్బ జోనల్ ఇన్‌చార్జి మహేశ్, శ్రీకాంత్, ప్రణీత్, సిద్ధు, సూర్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ నేటికి వాయిదా

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన 15వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజావేదిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించిందని అన్నారు. దీంతో ప్రజావేదికను శనివారం నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ఉపాధి హామీ, పోస్టల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, ప్రజలు ఈ ప్రజావేదికకు హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: నగరంలోని నాగారంలో ఉన్న గిరిజన సంక్షేమ మహిళా గురుకులు డిగ్రీ కళాశాలలో తాత్కాలిక పద్ధతిన బోధించేందుకు అర్హులైన అభ్యర్థులను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జంతుశాస్త్రం, సూక్ష్మ జీవశాస్త్రం, స్టాటిటిక్స్ బోధించేందుకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలన్నారు. సంబంధిత విభాగంలో పీజీ పూర్తి చేసిన వారై ఉండాలన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వచ్చే నెల 2న డెమో తరగతులు నిర్వహించి మెరిట్ ఆధారంగా రీజినల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: తన భూమిని అక్రమంగా కబ్జా చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నీరడి సాయన్న కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలూర్ మండలంలో ఉన్న తన భూమిలోకి పక్కనే ఉన్న ఉమ్మెడ మహేశ్ అనే వ్యక్తి వచ్చి కబ్జా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించిన నాకు న్యాయం చేయాలని బాధితుడు సాయన్న కోరారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు



నిజామాబాద్‌నాగారం: రక్తదానంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడిన వారిమవుతామని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బుస్సా అంజనేయులు అన్నారు. శుక్రవారం నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న రిలియన్స్‌మాల్‌లో రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు, మాల్‌లో పని చే సే సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కార్యదర్శి అమర్‌నాథ్, డాక్టర్ రాజేశ్, సభ్యులు పాల్గొన్నారు.

నేడు మహాసభ

డిచ్‌పల్లి: ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం బర్ధిపూర్‌లో జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్గం మోహన్, శ్రీనివాస్ శుక్రవారం పేర్కొన్నారు. సభకు ప్రొఫెసర్ కోదండరాం, రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మారెడ్డి, విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, రాష్ట్ర నాయకులు చొప్పరి శంకర్ హాజరవుతారని అన్నారు. సభను జిల్లాలోని ఆర్‌ఎంపీ, పీఎంపీ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



డొంకేశ్వర్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు



సాలూర మండల కేంద్రంలో..



బాల్కొండలో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మానాల మోహన్‌రెడ్డి



పోతంగల్‌లో..



నందిపేటలో..



కోటగిరిలో..



బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో..



వేల్పూర్‌లో..

కమ్మర్‌పల్లి/ డొంకేశ్వర్/ బోధన్/ ఆర్మూర్‌టౌన్/ వర్ని/ రుద్రూర్/ నందిపేట్/ బోధన్‌టౌన్: దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్థిక రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలిపిన మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకారం యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలపతి, రమేశ్, మోహన్, రవీందర్, హరిదాస్, రాజునాయక్, గురుదాస్, గజన్‌లాల్, భూమయ్య పాల్గొన్నారు.

డొంకేశ్వర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గొడిశరం భూమేశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్, పార్టీ మండల అధ్యక్షుడు, హున్సా సొసైటీ చైర్మన్ మందర్న రవి, నాయకులు కేజీ గంగారాం, ఇల్తెపు గంగారాం, సాక్యం రవి, రాహుల్ లక్ష్మణ్, గౌస్, దేవరావు, మూర్గె శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నాయకులు పండిత్ పవన్, చిట్టి, అనిల్, పూల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. వర్ని, చందూర్, మోస్రా మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్, నరోజి గంగారాం, కర్క అశోక్, నిస్సార్, మేక వెంకటేశ్వర రావు, గోపాలరావు, నాగయ్య, వడ్ల నరేశ్, మారుతి, సుదర్శన్ గౌడ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు. కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, పార్టీ కోటగిరి మండల అధ్యక్షుడు షాహీద్, కొట్టం మనోహర్, వర్ని శంకర్, నాయకులు గంట్ల విఠల్, చాంద్ పాషా, మన్సూర్, గౌతమ్, సాయిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు పెంట ఇంద్రుడు, పిప్పర సాయరెడ్డి, వైస్ గంగాధర్, ఇస్సుబ్, జమీల్, దమ్మాయి శ్రీను, మన్సూర్ భూమేశ్, హైమద్, తుక్కన్న, ప్రభుదాస్, ఎడ్డిగారి నిఖిల్, రఫిక్, మన్నె సాగర్, బలగం దశరథ్, గంగా సాయిలు, మేకల గంగాధర్, మురళి, డిష్ గంగాధర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంతచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాము, ఖలీం, శ్రీనివాస్ రెడ్డి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మన్మోహన్‌సింగ్ కీలకపాత్ర

వేల్పూర్: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, ఆయన మృతి దేశానికి తీరని లోటు అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయనకు సంతాపం ప్రకటించారు. ఆర్థిక వేత్తగా, ఆర్‌బీఐ గవర్నర్‌గా, ఆర్థికశాఖ మంత్రిగా, ప్రధాన మంత్రిగా దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులందరికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, గొరాయి నరేందర్, దామోదర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..



వర్నిలో..



రుద్రూర్‌లో..

రహదారులపై ప్రమాదకర గుంతలు



బొంకన్‌పల్లి బీటీ రోడ్డుపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

మాక్లూర్: మండలంలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన ప్రమాదకర గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని బొంకన్‌పల్లి, అమ్రాద్, ధర్మోరా, గొట్టిముక్కల బీటీ రోడ్లకు నడిమధ్యలో భారీ గుంతలు ఏర్పడ్డాయి. రహదారులపై రంధ్రాలు పడి సుమారు పది నెలలు కావస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. దీంతో రాత్రి వేళల్లో ఈ దారులగుండా ప్రయాణించాలంటేనే వాహనదారులు, ప్రయాణికులు జంకుతున్నారు. ఇది గమనించని వారు ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే చిక్లి శివారులోని నవీపేట మండలానికి సరిహద్దులో ఉన్న జన్నేపల్లి వంతెనపై కృంగిన రోడ్డుకు సగం మరమ్మతులు చేసి వదిలేశారు.

ఏడాది కాలంగా అలాగే వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు విరిగిపోయినవారు ఉన్నారు. ప్రమాదకర గుంతలు, పలు చోట్ల కృంగిన రోడ్లకు మరమ్మతు లు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువవుతోందని వల్లభాపూర్ మాజీ సర్పంచ్ శిలారి సుధాకర్, గొట్టిముక్కల మాజీ సర్పంచ్ దారం ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ గంగాధర్, మెట్‌పల్లికి చెందిన చిన్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారులపై ఏర్పడిన ప్రమాదకర గుంతలను పూడ్చి, అసంపూర్తిగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్రిస్మస్ ఫెస్టివల్ టోర్నమెంట్ ప్రారంభం

మాక్లూర్: మండలంలోని మెట్టు గ్రామంలో శుక్రవారం 38వ క్రిస్మస్ ఫెస్టివల్ టోర్నమెంట్‌ను స్థానిక పాస్టర్ రెవరెండ్ కె ఫ్రాంక్లిన్ ప్రారంభించారు. క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో ప్రారంభమైన క్రీడాపోటీలకు గాను మొత్తం 12 టీంలు పాల్గొన్నాయి. కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ పోటీల్లో వారు పాల్గొననున్నారు. ఈ నెల 31వరకు నిర్వహించే పోటీల్లో మొదటి రోజు వాలీబాల్ పోటీలు జరిగాయి. క్రీడాకారులను పాస్టర్ పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. శనివారం కబడ్డీ పోటీలు జరుగుతాయని టోర్నమెంట్ నిర్వాహక అధ్యక్షుడు కె ప్రసాద్ రాజు వెల్లడించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు బి అబ్రహం, నామ రత్నయ్య, యూత్ సభ్యులు కె ప్రశాంత్, డి సునీల్ పాల్గొన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆర్మూర్‌టౌన్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద శనివారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

విలీన సభను విజయవంతం చేయండి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బోధన్‌టౌన్: హైదరాబాద్‌లో శనివారం నిర్వహించే సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ విలీన సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి గౌతంకుమార్ కోరారు. శుక్రవారం బోధన్‌లో విలీనసభ గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు చిన్న పర్వయ్య, సూర్య, నిర్మల్, దాల్ మల్క పోశెట్టి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐకి సన్మానం



వేల్పూర్: మండలంలోని లక్కోర గ్రామానికి చెందిన మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఉట్నూర్ సుభాష్ కామారెడ్డి జిల్లా టీఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో ఆయనను శుక్రవారం స్థానిక నాయకులు సన్మానించారు. ఉట్నూర్ సుభాష్ ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో ఎంవీఐగా పనిచేస్తున్నారు. అసోసియేట్ అధ్యక్షుడుగా నియమితులైన తర్వాత గ్రామానికి రావడంతో పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పడగల్ సొసైటీ మాజీ చైర్మన్ దేగాం రాములు, రాష్ట్ర ఫిషర్‌మన్ సెల్ కోకన్వీనర్ బట్టు లక్ష్మణ్, వేల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ బైరి శ్రీధర్, డైరెక్టర్ చేపూర్ గంగాధర్ పాల్గొన్నారు.

ఆలయంలో పారాయణం



నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న భూలక్ష్మీమాత ఆలయంలో ధనుర్మాసంను పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణం చేశారు. అంతకు ముందు పురోహితులు భూలక్ష్మీ మాతకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

రాయకూర్‌లో దర్గా ఉర్సు ప్రారంభం



ఉర్సును ప్రారంభిస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు



కవాలిలో పాటలు పాడుతున్న భక్తులు

రుద్రూర్: మండలంలోని రాయకూర్‌లో రెండు రోజుల పాటు కొనసాగే సయ్యద్ మాలిక్ లతీఫ్ హబీబ్ ఉర్సు(సందాల్) కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ముజావర్ ఇంటి నుంచి శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అంతకు ముందు సంప్రదాయ భజన (కవాలి) నిర్వహించారు. దర్గా వద్దకు చేరుకుని చా దర్ సమర్పించారు. కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, మాజీ సర్పంచ్ బి గంగారాం, మాజీ ఎంపీటీసీ అనిల్ పటేల్, మాజీ ఉప సర్పంచ్ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్‌కు చెందిన అచ్చ వరుణ్, ఉల్లెంగల సనత్ సూర్య, కొడ సంజీవ్, బట్టు లక్ష్మి, బసకొండ దేవ్‌లకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రవికిరణ్, రాజన్న, రాకేశ్, మనోజ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	లీగల్లీ వీర్ (తెలుగు)-11.45 డ్రింకర్ సాయి(తెలుగు)-2.50 బేబీజాన్(హిందీ)-6.00 మార్క్స్(తెలుగు)-9.30
స్క్రీన్-2	మార్క్స్(తెలుగు)-10.40, 1.35 7.15, శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్ (తెలుగు)-4.30, 10.40
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-10.00 ముఫాసా(తెలుగు)- 1.30, 4.20 7.10, 10.00
స్క్రీన్-4	పుష్ప-2 (తెలుగు) -10.05, 2.10 6.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మార్క్స్ (తెలుగు)-10.40, 1.30 శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్ (తెలుగు) - 4.30, పుష్ప2 -7.00 బేబీజాన్(హిందీ)-10.40
స్క్రీన్-2	బేబీజాన్(హిందీ)-1.00 పుష్ప-2(తెలుగు)-4.00 యుఐ(తెలుగు)-7.40 మార్క్స్(తెలుగు)-10.20
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00 7.30, పుష్ప2-1.20, 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-11.10, 3.15 మార్క్స్(తెలుగు)-7.20 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.30, 1.20 7.30, బరోజ్-3డీ(తెలుగు) - 4.10 పుష్ప-2 (హిందీ)- 10.20
స్క్రీన్-3	బేబీజాన్(హిందీ)-11.00, 10.40 పుష్ప-2(హిందీ)-2.30, 6.35
స్క్రీన్ -4	మార్క్స్(తెలుగు)-10.30, 10.50 డ్రింకర్ సాయి(తెలుగు)-1.25 శ్రీకాకుళం పెర్లాక్ హోమ్స్ (తెలుగు)-4.35, బేబీజాన్(హిందీ)-7.20
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15, 2.15 విడుదల2(తెలుగు)-6.15,9.15
దేవి	ముఫాసా(2డీ తెలుగు)-11.00, 2.15 6.10 10.10
నటరాజ్	మార్క్స్(తెలుగు)-11.00, 2.15, 6.10 10.10
విజయ్	పుష్ప2 -10.30 2.15 6.10 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,300	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	73,800		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

విజయానంద్‌కు జాతీయ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న విజయానంద్

నిజామాబాద్‌నాగారం: నగరానికి చెందిన జేసీఐ ఇందూర్ పూర్వాధ్యక్షుడు జిల్కర్ విజయానంద్‌కు జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. శుక్రవారం హైదరాబాద్‌లో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 29 జోన్లకు చెందిన ప్రతినిధులు పాల్గొనగా 12వ జోన్‌కు చెందిన జేసీఐ ప్రతినిధి విజయానంద్‌కు 2024 ఏడాదిలో చేసిన సేవలకు జాతీయ ఉత్తమ అలుమ్ని క్లబ్ సభ్యుడిగా విన్నర్ అవార్డు దక్కింది. జేసీఐ జాతీయ చైర్మన్ అంబలగన్ చేతుల మీదుగా విజయానంద్‌కు అవార్డును అందజేశారు. గతంలో కూడా విజయానంద్‌కు రీజియన్, జోన్ స్థాయిలోనూ విన్నర్ అవార్డులు దక్కాయి. తనకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం సంతోషంగా ఉందని విజయానంద్ అన్నారు. అవార్డు రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో జేసీఐ జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ 12 చైర్మన్ జీవీఎన్ రాజు, జోన్ అధికారులు నవీన్, డీవీఎస్ గుప్తా, విశాఖ, శీతల్, శ్రీచందన, పూర్వ అధ్యక్షులు హరిదర్శన్, సమీర్ షా, వేముల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించాలి



నిజామాబాద్ సిటీ: రైతులు పండించిన పంటలను వారే స్వయంగా అమ్ముకునే విధంగా రైతులను కేంద్రం ప్రోత్సహించాలని ప్రముఖ న్యాయవాది హనుమంతరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేశంలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకు ప్రభుత్వాలు తగిన కృషిచేయాలన్నారు. సేంద్రియ పంటలను ప్రోత్సహించాలన్నారు. ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను పెంచేలా ప్రభుత్వం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వేల్పూరు భూమయ్య, ము త్యం, సంజీవరెడ్డి, సాయిలు, బుల్లయ్య, రాజారాం, సాయిప్రసాద్, వి.రాజ్యలక్ష్మి, అనీష్ పాల్గొన్నారు.